ప్రభాత **జయభేరి**
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర య...
jayabherinews
JAYABHER...OM
13-01-2025
సోమవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 122 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి




# హైదరాబాద్ మెట్రో దేశంలోనే రెండో స్థానం

✍ జయభేరి, హైదరాబాద్:

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు (సాగర్ జీ) ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలంటే మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్ వంటి ప్రాజెక్టులు అవసరమని అన్నారు. హైదరాబాద్ మెట్రో దేశంలోనే రెండో స్థానంలో ఉండగా, గడిచిన పదేళ్లలో ఎలాంటి ప్రగతి లేని కారణంగా 9 వ స్థానానికి పడిపోయిందని, కేంద్ర మంత్రిమండలి రాబోయే సమావేశంలో మెట్రో విస్తరణకు ఆమోదముద్ర పడేలా నాయకులు చొరవ చూపాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిని ఇప్పుడు విస్మరిస్తే మరెప్పుడూ ముందుకు పోలేమని అన్నారు. దేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడంలో తెలంగాణ వంతు

...మిగతాది 2 లో

**తెలంగాణ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన, కావలసిన నిధులను తెచ్చుకోవడంలో అందరూ సహకరించాలని కోరారు.**

# ఇంటింటికీ పైప్‌లైన్ స్వచ్ఛమైన గ్యాస్

### త్వరలో 99 లక్షల కుటుంబాలకు సరఫరా- సీఎం చంద్రబాబు



24 గంటలు గ్యాస్ సరఫరా అయ్యేలా, నేరుగా పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరాను సీఎం చంద్రబాబు ఆదివారం ప్రారంభించారు. భవిష్యత్‌లో ఏపీ నుంచి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.
"నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. మరొక్క అడుగు ముందుకు వేసి, 24 గంటలు గ్యాస్ సరఫరా అయ్యేలా, నేరుగా పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుచానూరులో ఇంటింటికి నేచురల్ గ్యాస్ సరఫరాను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం తిరుచానూరులో ఓ వినియోగదారుడి ఇంట్లో స్టవ్ వెలిగించి టీ పెట్టారు. పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య తేడాలను వినియోగదారుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాణిజ్య వాహనాలు, ఆటో రిక్షాలు, సీఎన్జీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

**99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా**

ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుతుందని సీఎం చంద్రబాబు

...మిగతాది 2 లో

# జనవరి 20న ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం

### ఇప్పటివరకు 170 మిలియన్ డాలర్ల విరాళాలు!



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. భారత్‌కు కూడా ఆహ్వానం అందింది. కేంద్రమంత్రి ఎస్ జైశంకర్ ఈ కార్యక్రమానికి వెళ్లనున్నారు.
అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జనవరి 20న వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ భవనంలో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి గ్లోబల్ లీడర్ల నుంచి టెక్ దిగ్గజాలు, ఇతరులు హాజరుకానున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి అమెరికా నుంచి భారత్, చైనాలకు ఆహ్వానాలు కూడా వెళ్లాయి. భారత్ నుంచి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అయితే చైనా

...మిగతాది 2 లో



# తగేదేలే..! కోడి పందేల జోరు..!

### ఆంక్షలెన్ని ఉన్నా జోరుగా కోడి పందేలు చేతులు మారనున్న కోట్ల రూపాయలు

సంక్రాంతి వేళ ఏపీలో కోడి పందేలకు బరులు సిద్ధమయ్యాయి. ఓవైపు కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నప్పటికీ... చాలాచోట్ల నిర్వాహకులు తగ్గేదేలే అన్నట్లు ముందుకెళ్తున్నారు. అక్కడక్కడ బరులపై పోలీసులు దాడులు చేస్తున్నారు. ఈసారి కూడా కోట్లల్లోనే డబ్బులు చేతులు మారే అవకాశం ఉంది. సంక్రాంతి అంటే వెంటనే గుర్తుకొచ్చేది కోడి పందేలు.. ఉభయ గోదావరి జిల్లాలతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. లక్షలు కాదు కోట్లలోనే డబ్బులు చేతులు మారే అవకాశం ఉంటుంది. కోడి పందేలకు పెట్టింది పేరు ఉభయ గోదావరి జిల్లాలు.. కృష్ణా, గుంటూరు జిల్లాలో మోస్తారుగా జరుగుతాయి. ఇతర జిల్లాల్లో అక్కడక్కడ జరుగుతాయి. అయితే కోడి పందేలపై రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కోడి పందేలాను అడ్డుకోవాలని స్పష్టం చేసింది. ఓవైపు హైకోర్టు ఆంక్షాలెన్ని ఉన్నా కోడి పందేలు జోరు మాత్రం తగ్గటం లేదు. పందెంరాయుళ్లు తగ్గేదే లేదనంటూ అడుగులు వేస్తున్నారు. అడపాదడపా

...మిగతాది 2 లో

# రైతు భరోసా మార్గదర్శకాలు

✍ జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా స్కీమ్ మార్గదర్శకాలను విడుదల చేసింది. భూ భారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే పంట పెట్టుబడి సాయం అందుతుందని ప్రకటించింది. డీబీటీ విధానంలో డబ్బులను జమ చేస్తారు. రైతు భరోసా మార్గదర్శకాలు వచ్చేశాయ్. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. జనవరి 26వ తేదీ నుంచి ఈ స్కీమ్ ప్రారంభమవుతుందని ప్రకటించింది. భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే పంట పెట్టుబడి సాయం అందుతుందని తెలిపింది. అర్హత లేని భూములకు రైతు భరోసా ఇవ్వరని స్పష్టం చేసింది. ఎకరాకు రూ. 12 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని మార్గదర్శాల్లో పేర్కొంది. ఆర్వో



ఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని స్పష్టం చేసింది. ఫిర్యాదుల పరిష్కారం బాధ్యత కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు వివరించింది.


...మిగతాది 2 లో

# ఒక స్కూల్‌లో షాకింగ్ ఘటన

### స్కూల్‌లో 80 మంది అమ్మాయిల షర్ట్‌లు తీయించి ఇంటికి పంపిన ప్రిన్సిపాల్

✍ జయభేరి, ఝార్ఖండ్:


ఝార్ఖండ్‌లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. క్లాస్ 10కి చెందిన 80 మంది విద్యార్థినులను షర్ట్‌లు లెకుండా ఇంటికి పంపించాడు ఓ స్కూల్ ప్రిన్సిపాల్... ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.
ఝార్ఖండ్ ధన్‌బాద్‌లో జోరాపోఖర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ స్కూల్‌లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. క్లాస్ 10 విద్యార్థినులు "పెన్ డే" నిర్వహించుకున్నారు. కానీ అది



ప్రిన్సిపాల్‌కి నచ్చలేదు.. చొక్కాలపై మెసేజ్‌లు రాసుకున్నందుకు కోపంతో, 80 మంది అమ్మాయిలను షర్ట్‌లు తీసేయాలని ఆదేశించాడు. బలవంతం చేయడంతో

...మిగతాది 2 లో

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తప్పిన పెను ప్రమాదం





మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పెను ప్రమాదం తప్పింది. వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా ఆయన కారు రెండు టైర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. డ్రైవర్ చాకచక్యంగా కారును అదుపుచేయడంతో ప్రమాదం తప్పింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు ఒకేసారి రెండు టైర్లు పేలడంతో కంట్రోల్ తప్పింది. డ్రైవర్ చాకచక్యంతో కారును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అనంతరం ఎస్కార్ట్ కారులో

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

# హైదరాబాద్ యూత్ చాప్టర్ ఆఫ్ ప్యూర్ ఎన్జీవో ప్రారంభం



■ యూత్ చాప్టర్ దాని సభ్యులను ఐక్యరాజ్యసమితి యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో (SDGలు) కలసి పనిచేస్తారు

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 12 :

హైదరాబాద్ యూత్ చాప్టర్ ఆఫ్ ప్యూర్ పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్, ఎన్జీవో నగరంలోని కిస్మత్‌పూర్‌లోని ప్రెస్టీజ్ రాయల్ వుడ్ క్లబ్ హౌస్‌లో జరిగిన సంక్షిప్త కార్యక్రమంలో ప్రారంభించబడిందని నగరంలో విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో ఆ సంస్థా తెలియజేసింది. సామాజిక మార్పు కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు యువ నాయకులు తరలిరావడంతో ఈ సంఘటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. మెంటర్ రాఘవి రెడ్డి డైరెక్టర్ క్రిష్ కోర్, ఒక ఉత్సాహభరితమైన 6వ తరగతి విద్యార్థి నేతృత్వంలో ఈ చాప్టర్ ప్రారంభం. ఈ కొత్త చాప్టర్ ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా యూత్ చాప్టర్ల నెట్‌వర్క్‌లో చేరింది. పలువురు యువకులు వారి తల్లిదండ్రులు కళ్లెం రాఘవ రెడ్డి, రాకేష్ రెడ్డి, సంతోష్ కుమార్, వీణా రెడ్డి, సమీర నిమ్మగడ్డ లాంచ్‌లో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ అర్చన రవికిరణ్, పీడియాట్రిక్ పాలియేటివ్ పాల్గొన్నారు. ఆవిడ క్యాన్సర్ బారిన పడిన చిన్నపిల్లలా కేర్‌లో అగ్రగామిగా పనిచేసినందుకు ప్రసిద్ధి చెందారు. ప్యూర్ వ్యవస్థాపకురాలు, CEO అయిన డాక్టర్ శైలా తాళ్లూరి కూడా ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, సానుభూతి, నాయకత్వం, వైవిధ్యం, ఆవిష్కరణ, స్థిరత్వం, సామాజిక ప్రభావాన్ని పెంపొందించే






ఈ చాప్టర్ ఉపయోగపడుతుంది తెలిపారు. ఇది తెలంగాణలో మొదటి అధ్యాయం, భారతదేశంలో రెండవది ప్రపంచంలో 51వ అధ్యాయం అని ప్యూర్ వ్యవస్థాపకురాలు, CEO శైలా తాళ్లూరి అన్నారు. అధ్యాయం లక్ష్యాలు ఐక్యరాజ్యసమితి 17 సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (SDGలు)తో సమలేఖనం చేయబడ్డాయి. ఈ 51 అధ్యాయాల్లోని 500 మందికి పైగా సభ్యులు SDGల గురించి అవగాహన కలిగి ఉన్నారని ఆమె చెప్పారు. ఈ అధ్యాయాలలో ప్రతి ఒక్కటి మూడు స్థానిక ప్రాజెక్ట్‌లపై పని చేస్తుంది, స్థానిక సంఘాలతో కలిసిపోతుంది. వారు ప్రతి సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో కూడా పాల్గొంటారు. కాబట్టి వారికి పాల్గొనడం ద్వారా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తాము. అంతర్జాతీయ ప్రాజెక్టులో భాగంగా ఈ నెల 20 నుంచి 24 వరకు దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు కొద్దిమంది యూత్ చాప్టర్ సభ్యులను తీసుకెళ్తామని ఆలా వారికీ అంతర్జాతీయ అనుభవం కల్పిస్తామని శైలా తాళ్లూరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌టన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) డిప్లొమా రెండో సంవత్సరం కోసం పాలిటెక్నిక్‌లో డిప్లొమా చదువుతున్న నిరుపేద బాలిక మారంపెల్లి మధుమితకు కోసం తిరిగి రూపొందించిన ల్యాప్‌టాప్‌ను (సెకండ్ హ్యాండ్) అందజేశారు. బాలిక తల్లిదండ్రులు ఆమెకు ల్యాప్‌టాప్ ఇవ్వలేకపోయారు. PURE ముందుకు వచ్చి సెకండ్ హ్యాండ్ హైఎండ్ ల్యాప్‌టాప్‌ను విరాళంగా ఇచ్చింది. గ్రహీత మధుమిత మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామీణ ప్రాంత బాలికల సాధికారతలో ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. చాలా కంపెనీలు ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు లేదా డెస్క్‌టాప్‌లు వంటి పరికరాలు ఉపయోగించగల స్థితిలో కలిగి ఉన్నాయి. అటువంటి పరికరాలు, విరాళంగా ఇస్తే, వాటిని తిరిగి ఉపయోగించుకోవచ్చు, సద్వినియోగం చేసుకోవచ్చు. ఇటువంటి పరికరాలు తక్కువ ఆదాయ నేపథ్యాల పిల్లలకు ఆన్‌లైన్ విద్యను అందించగలవని వెంకట్, మామ, మధుమిత సంరక్షకుడు తెలిపారు

▶▶ మొదటిపేజీ తరువాయి

## దేశంలోనే రెండో స్థానం

సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రికి చెప్పానని, ఆ సాధన దిశగా తెలంగాణలో అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణకు పోర్టు లేని కారణంగా డ్రైపోర్టుకు అనుమతి ఇవ్వాలని, అలాగే సమీపంలోని బందరు రేవుకు కనెక్టివిటీ ఉండాలన్న విషయాన్ని కూడా ప్రధాని దృష్టికి తెచ్చామన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అంశాన్ని కూడా ప్రధాని సహకారం కోరామని, ఇలాంటి విషయాల్లో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సహకరించాలని కోరారు. తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని, హైదరాబాద్ దేశంలోని ఏ ఇతర నగరాలతో కాకుండా న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడుదామని చెప్పారు. తమిళనాడులో రాజకీయంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన అంశాల్లో సమిష్టిగా పనిచేస్తారని ఉదహరిస్తూ తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారని గుర్తుచేస్తూ ప్రత్యేక రాష్ట్రంలో ఉన్నామంటే విద్యార్థులు రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించడమేనని అన్నారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీకి కట్టుబడి ఉంటారని, అలాంటి రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో రాణించాలని భావించే వారు ఉనిక పుస్తకాన్ని చదవాలని అన్నారు. చట్టసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షం ఎత్తి చూపించాలని, కాలక్రమేణా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించాలన్న ఉద్దేశంతోనే గత 13 నెలల్లో జరిగిన అసెంబ్లీ తీరు తెన్నులే ఉదహారణగా చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలు తీసుకురావాలని సాగర్ జీ పాదయాత్ర చేశారని, అలాగే గోదావరి జలాల వినియోగం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకొచ్చారని అన్నారు. గోదావరి జలాల వినియోగంపై సాగర్ జీ సలహాలు, సూచనలు ఎంతో అవసరమని, మహారాష్ట్రలో మునుగుతున్న భూములకు సంబంధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని గతంలో నేను సాగర్ జీని కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తనకు భేషజాలు లేవని, తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా, అందరి సహకారం తీసుకుంటానని అన్నారు. సాగర్ జీ గవర్నర్‌గా మహారాష్ట్ర, తమిళనాడు రెండు రాష్ట్రాల్లో సమర్థవంతంగా పనిచేసి తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం రాష్ట్రంలో 75 ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో YoungIndiaSkillsUniversity ఏర్పాటు, దాని ఆవశ్యకత, క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ వంటి పలు కీలక అంశాలను వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

## ఇంటింటికీ పైప్‌లైన్ స్వచ్ఛమైన గ్యాస్

ఆకాంక్షించారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని స్పష్టం చేశారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. రాష్ట్రంలో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. హైవేలు, సముద్రతీరం, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కోసం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఏజీ&పీ... 'థింక్ గ్యాస్' పేరిట కింద పైపుల ద్వారా గృహాలు, పరిశ్రమలకు నేరుగా నేచురల్ గ్యాస్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మద్దతుతో తిరుపతితో పాటు రాయలసీమలోని మరో మూడు జిల్లాల్లో ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 25 సంవత్సరాల లైసెన్స్ పొందింది. ఈ సంస్థ గృహ వినియోగదారులు, పారిశ్రామిక యూనిట్లు, వాహన యజమానులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (CNG) సరఫరా చేస్తుంది. డీపీఎన్జీ పర్యావరణ అనుకూలమైంది. అలాగే తక్కువ ఖర్చుతో ఎల్పీజీకి ప్రత్యామ్నాయం. ఎల్పీజీ సిలిండర్ల మాదిరిగా కాకుండా, డీపీఎన్జీ పైప్‌లైన్‌ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా గ్యాస్ సరఫరా చేస్తారు. ఎల్పీజీతో పోలిస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులకు సురక్షితమైన, అనుకూలమైన గ్యాస్ సరఫరా చేయొచ్చని నిర్వాహికులు అంటున్నారు.

## రైతు భరోసా మార్గదర్శకాలు

**కీలక అంశాలు:**

రైతు భరోసా స్కీమ్ జనవరి 26, 2025వ తేదీ నుంచి అమలు చేస్తారు. రైతు భరోసా స్కీమ్ కింద ఎకరాకు రూ. 12000 పంట పెట్టుబడి సాయం అందిస్తారు. భూభారతి (ధరణి)లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే పంట పెట్టుబడి సాయం అందుతుంది. అర్హత లేని భూములను తొలగిస్తారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులవుతారు. డీబీటీ (నగదు బదిలీ) పద్ధతిలో రైతు భరోసా సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఎన్ఐసీ, హైదరాబాద్ వారు ఐటీ భాగస్వామిగా బాధ్యతలు నిర్వహిస్తారు. రైతు భరోసా స్కీమ్ ను వ్యవసాయశాఖ సంచాలకులు అమలు చేస్తారు. జిల్లా కలెక్టర్లు పథకం అమలును పర్యవేక్షిస్తూ, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి బాధ్యులుగా ఉంటారు.

ఇక రైతు భరోసా స్కీమ్ ను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం... సీలింగ్ విషయాన్ని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. తొలి నుంచి ఈ పథకం అమలులో సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేది ఉత్కంఠను రేపింది. గతంలో ఉన్న రైతుబంధు పథకం అమలులో అనేక లోపాలు ఉన్నాయని.. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. గతంలో మాదిరిగా స్కీమ్ అమలు ఉండదని... సాగు యోగ్యత ఉన్న భూములకే రైతు భరోసా ఇస్తామని కూడా క్లారిటీ ఇచ్చింది.

నిజానికి రైతు స్కీమ్ అమలుపై ప్రాథమికంగా కొన్ని సందేహాలు తెరపైకి వచ్చాయి. ఇందులో సీలింగ్ అంశం కూడా ఒకటిగా ఉంది. గతంలో అమలు చేసిన రైతుబంధు పథకం కింద ఒక రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా.. పంట పెట్టుబడి సాయం అందించారు. ఎలాంటి సీలింగ్ ను కూడా నిర్ణయించలేదు. దీంతో రైతుకు ఎంత విస్తీరణంలో భూమి ఉందో.. అంతమేరకు పంట సాయం అందింది. అయితే రైతు భరోసా స్కీమ్ లో సీలింగ్ ఉంటుందనే చర్చ జోరుగా జరిగింది. అయితే తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో సీలింగ్ అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించలేదు. దీంతో సాగు యోగ్యత ఉండే ఎన్ని ఎకరాలకైనా పంట పెట్టుబడి సాయం అందటం ఖాయమనే అర్థమవుతోంది.

## తగ్గేదేలే..!

పోలీసులు హడావుడి చేసినప్పటికీ... ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులే రంగంలోకి దిగడంతో ఈసారి కూడా కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. ఒకప్పుడు సరదాగా మొదలైన పందేలు... ఇప్పుడు ఏకంగా ఒక వ్యాపారంగా మారాయని చెప్పొచ్చు. ఈ పందేలు ఆడేందుకు బలంగా ఉన్న కోళ్లను ఎంపిక చేస్తున్నారు. కొన్ని నెలల ముందునుంచే వాటికి పౌష్టికాహారం పెట్టి పందేల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాత్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందేలా జరుగుతాయి. పెద్ద వాటిల్లో రోజుకు 20 నుంచి 30 పందేలు జరిగితే... గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరమవుతాయి. కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ వంటి జాతి కోళ్లు పందేల్లో కాలు దువ్వనున్నాయి. వీటి హవానే ఏళ్ల నుంచి కొనసాగుతుంది. ఈ సారి కూడా ఈ జాతి కోళ్లదే హవా కొనసాగుతుందని పందేంరాయుళ్లు అంచనా వేస్తున్నారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందేలను నేర్పడం వంటివి చేస్తారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా... ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం

అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఎటువంటి సమాచారం లేదు.

**చైనా అధ్యక్షుడికి పిలుపు**

ట్రంప్ అతిథుల జాబితాలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రపంచ వేదికపై అమెరికాకు అతిపెద్ద ప్రత్యర్థిగా ఉన్న చైనా అధ్యక్షుడిని తన ప్రమాణస్వీకారానికి పిలవడం ఒక ముఖ్యమైన అడుగు. ట్రంప్ తన మిత్రులనే కాకుండా శత్రువులను, పోటీలో ఉన్న వ్యక్తులను కూడా ఆహ్వానించాలనుకుంటున్నారని ట్రంప్ అధికార ప్రతినిధి లెవిట్ తెలిపారు. చైనా అధ్యక్షుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లేనప్పటికీ, ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ లేదా విదేశాంగ మంత్రి వాంగ్ యీని అమెరికాకు పంపే అవకాశం ఉంది. ఇటలీ, అర్జెంటీనా తదితర దేశాల అధినేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

**భారత్ తరపున ఎస్ జైశంకర్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరపున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరుకానున్నారు. జనవరి 20న వాషింగ్టన్ డీసీలో జరిగే కార్యక్రమంలో విదేశాంగ మంత్రి పాల్గొంటారని ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. దీనితో పాటు అక్కడ ఉన్న పలువురు ప్రపంచ నాయకులతో కూడా ఆయన సమావేశమవుతారు. ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు అమెరికాతో పాటు ప్రపంచం నుంచి చాలా మంది ఎదురు చూస్తున్నారు. తద్వారా రాబోయే ట్రంప్ ప్రభుత్వానికి తమ మద్దతును చూపించవచ్చు. ఈ కార్యక్రమానికి పలువురు అమెరికన్ టెక్ దిగ్గజాలు విరాళాలు అందించారు.

**170 మిలియన్ డాలర్లు**

డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఇప్పటి వరకు 170 మిలియన్ డాలర్లు వచ్చాయి. కొత్త ప్రభుత్వంతో తమ సంబంధాలను పటిష్టంగా ఉంచుకోవడానికి, పలువురు వ్యాపార దిగ్గజాలు.. ట్రంప్ బృందానికి ఉదారంగా విరాళాలు ఇచ్చారు. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఇప్పటివరకు 170 మిలియన్లు వచ్చాయి. త్వరలో ఈ సంఖ్య 200 మిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. బోయింగ్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి బడా వ్యాపార సంస్థలు భారీగా విరాళాలు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు రాబోతున్నారని అంటున్నారు. విరాళాలు ఇచ్చే వారికి కూడా వీఐపీ టికెట్లు నిరాకరిస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి. స్థలం కొరత, ఇప్పటికే సీట్లు నిండిపోవడంతో చాలా మందికి వీఐపీ పాసులు నిరాకరించినట్లు తెలుస్తోంది.

## తప్పిన పెను ప్రమాదం

మంత్రి పొంగులేటి ఖమ్మం చేరుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో మంత్రి పొంగులేటితో పాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు. అంతకు ముందు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మంత్రులు కొండా సురేఖ, సీతక్కలతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై మంత్రి పొంగులేటి కలెక్టర్ల కార్యాచరణ, సమన్వయ సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణకు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమావేశం మంత్రులు చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభిస్తుంది.

ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. మొదటి విడతలో లబ్ధి చేకూరని వారికి తరువాత విడతల్లో అవకాశం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా మరో నాలుగు హామీలు అమలు చేస్తామన్నారు. అర్హత ఉండి ప్రజాపాలన యాప్ లో నమోదు కానీ దరఖాస్తులు మ్యానువల్ గా నమోదు చేస్తామన్నారు. నాలుగు సంక్షేమాల అమలులో అవలంభించాల్సిన విధివిధానాలపై హన్మకొండ ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం అయ్యారు.

## ఒక స్కూల్‌లో షాకింగ్ ఘటన

చొక్కాలు విప్పేసిన అనంతరం విద్యార్థినులు.. షర్ట్‌లు లేకుండానే, బ్లేజర్లలో ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. వాస్తవానికి షర్ట్‌లపై మెసేజ్‌లు రాసుకున్నందుకు విద్యార్థినులు క్షమాపణలు చెప్పినప్పటికీ, ప్రిన్సిపాల్ ఒప్పుకోలేదని, షర్ట్‌లు తీయించి ఇంటికి పంపించాడని తెలుస్తోంది. ఝార్ఖండ్ స్కూల్ ఘటనపై ధన్‌బాద్ డిప్యూటీ కమిషనర్ మాధవి మిశ్రాకు విద్యార్థినుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

ధన్‌బాద్ డిప్యూటీ కమిషనర్ మాధ్వీ మిశ్రా మీడియాతో మాట్లాడుతూ.. పలువురు తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు అందిందని తెలిపారు. ఝార్ఖండ్ స్కూల్ ఘటనపై విచారణ జరిపేందుకు విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. "ప్రిన్సిపాల్‌పై పలువురు సంరక్షకులు ఫిర్యాదు చేశారు. బాధిత బాలికల్లో కొందరితో కూడా మాట్లాడాం. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. దీనిపై విచారణ జరిపేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేశాం," అని మిశ్రా మీడియాకు తెలిపారు. డీసీ ఏర్పాటు చేసిన కమిటీలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఇందులో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్, జిల్లా విద్యాధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఉంటారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని డీసీ స్పష్టం చేశారు. ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు చేసినప్పుడు ఝరియా బీజేపీ ఎమ్మెల్యే రాగిణి సింగ్ కూడా తల్లిదండ్రులతో కలిసి శనివారం డిసి కార్యాలయానికి వెళ్లారు. ఈ ఘటన సిగ్గుచేటని, దురదృష్టకరమని సింగ్ అభివర్ణించారు. మరోవైపు ఝార్ఖండ్ స్కూల్ ఘటన అటు స్థానికంగా, ఇటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెన్ డే వంటివి సహజమైన విషయమే అని, కానీ ప్రిన్సిపాల్ చేసింది తప్పని అందరు మండిపడుతున్నారు. ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా పాలన అంటు గుండాయిజమా చలాయిస్తున్నారు

■ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**జయభేరి, జగదేవపూర్, జనవరి 12 :**



ఇందిరమ్మ రాజ్యంలో గుండాయిజమా అని జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో బి అర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం సిగ్గు చేటు అని ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండారాజ్యం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. తమ పార్టీ నాయకులు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పలేని కాంగ్రెస్ నాయకత్వం దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సీఎం రేవంత్ మాటలతో దాడులు చేస్తుంటే.. ఆ పార్టీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. పదేళ్లుగా బంద్దైన ఆత్మహత్యలు మళ్లీ మొదలైనా.. ముఖ్యమంత్రికి మనసు రావడం లేదా అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 2004 2014 వరకు అత్మహత్యల పరంపర కొనసాగింద న్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అదే కొనసాగుతుందని మండిపడ్డారు. అధికారం చేతిలో ఉన్నదని గూండాగిరీ ప్రదర్శించడం సిగ్గు చేటు అని చెప్పారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని గెలుపు ఓటమి సహజం అని చెప్పారు. వచ్చే ఎలక్షన్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బి అర్ ఎస్ పార్టీ కార్యాలయాల పై దాడి చేయడం కాదు..మీరు ఎలక్షన్ మందు ప్రకటించిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడం పై దృష్టి పెట్టాలని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య, మండల బి అర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, పిర్లపల్లి మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, లింగరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్, బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరాజు, లింగ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు కనకరాజు, గజం కుమార్, కనకయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలుగా జల్లి శైలజ

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలుగా మాజీ జడ్పీటీసీ జల్లి శైలజ హరినాథ్ ని బిజెపి ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ మాట్లాడుతూ బిజెపి అధిష్ఠానం తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇవ్వడంతో మరింత భాధ్యత పెరిగింది అని, పదవిగా భావించకుండా భాధ్యతగా భావించి మేడ్చల్ జిల్లాలో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలిచే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధి పైన ఎ సమస్య అయిన ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, సమస్యను పరిష్కరించే దిశగా బిజెపి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

## ఐదు జిల్లాల్లో కరువు పరిస్థితులు

**జయభేరి, కర్నూలు, జనవరి 12:**

ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాది నెలకొన్న ఖరీఫ్ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర నుంచి సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని ఏపీ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను రెవిన్యూ కార్యదర్శి సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాల్లో గత ఏడాది కరువు పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో 19మండలాలు, చిత్తూరులో 16 మండలాలు, శ్రీ సత్య సాయిలో 10 మండలాలు, అనంతపురంలో 7 మండలాలు, కర్నూలులో 2 మండలాలను ఇప్పటికే ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించారు. వాటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలుగా సిసోడియా పేర్కొన్నారు. కేంద్ర కరువు మాన్యువల్ ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33% అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని వివరించారు. కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో సుమారు 1 లక్ష మంది రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశుగ్రాసం, పశుగ్రాస విత్తనాల సరఫరా, 60% సబ్సిడీపై , 40% సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు. వ్యవసాయ శాఖ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకనే సంక్రాంతి..!

■ కెబి పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య

**జయభేరి, జగదేవపూర్, జనవరి 12 :**



సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని కెబి ఫౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం కేబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు, చెరుకు గడలు, పాల పొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ప్రథమ స్థానంలో కల్పన, ద్వితీయ స్థానంలో మానస, తృతీయ స్థానంలో సుహాసిని ప్రతిభ చాటారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు.

చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ ..సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు, మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే యివకులకు సోమవారం క్రికెట్ టోర్నమెంట్, మంగళవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఉపాద్యాయులు శంకర్, రమాదేవి, నాయకులు మల్లేశం, కిష్టయ్య, కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు, జర్నలిస్టులు పరశురామ్, నరేష్ యూత్ సభ్యులు అశోక్ ప్రకాష్ స్వామి క్రిష్ణ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు వివేకానంద

■ ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 12 :**




స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చెర్మన్ జకీయుద్దీన్, మరియు యువజన ప్రతినిధులతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపి ముందుకు సాగుతున్న యువ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉపన్యాస మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, డాక్టర్ నరేష్ బాబు, వివిధ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు యువజన ప్రతినిధులు బాలకృష్ణ, శ్రీధర్ గౌడ్, నర్సింలు, సురేష్, నాగరాజు గౌడ్ మనోహర్, శ్రీనివాస్, ప్రశాంత్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్యవర్గ సభ్యునిగా కొట్టాల

**జయభేరి, గజ్వేల్, జనవరి 12 :**



ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో అఖిలభారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర కశ్యప్ కోలి అధ్యక్షతన జరిగిన అఖిలభారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కొట్టాల యాదగిరి ముదిరాజును జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశప్ కార్యనిర్వాక అధ్యక్షులు రొటాం భూపతి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతు ముదిరాజ్ సమక్షంలో అందజేశారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు పదిమంది ప్రతినిధులు హాజరు కాగా తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కొట్టాల యాదగిరి ముదిరాజును కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు..దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో పిలువబడుతున్న కోలి సామాజిక వర్గాన్ని ఏకం చేయడమే లక్ష్యంగా అందరిని ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి రాజకీయాల కతీతంగా సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అఖిల భారతకోలీ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముదిరాజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కోలి సమాజ్ అధ్యక్షులు లయన్ కె హనుమంతరావు ముదిరాజ్ షాద్నగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే బాబయ్య ముదిరాజ్ డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్, ఇమ్మడి గోపి ముదిరాజ్, రావుల రాజేందర్ ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముదిరాజ్, వన్యబోయిన చిన్నయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, భూపాల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ కల్చరల్ సొసైటీ, బోడుప్పల్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ముగ్గుల పోటీలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసినటువంటి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు పన్నాల బుచ్చిరెడ్డి, తీయగూర గోపి రెడ్డి, సంతోష్ కుమార్, శ్రీనివాస్, శ్రీ లక్ష్మి, కరుణాకర్, టి సతీష్, శ్రీ అభిలాష్ రెడ్డి, సజ్జన్ సింగ్ కాలనీ మహిళలు.

**జయభేరి, మేడిపల్లి**

## ముగ్గుల పోటీలల్లో విజేతలకు బహుమతులు



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ లో బజరంగ్ దళ్ యూత్, 13వ డివిజన్ లో జెన్న రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలుగా ఎన్నుకొన్న మహిళలకు బహుమతులు అందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, దానగళ్ల అనిత యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వవహించిన చిన్న ముదిరాజ్, జెన్న రాజుని మేయర్ అభినందించారు.


## మార్నింగ్ వాక్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మహేందర్ రెడ్డి



**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో పి ఆర్ టి యు టీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డితో కలిసి వాకర్స్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి తాను పిఆర్టియుటిఎస్ అధికారిక అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తనను మీరందరూ ప్రథమ ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించాలని వాకర్స్ ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి మర్రి జైపాల్ రెడ్డి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు లక్ష్మీనారాయణ, బీరయ్య, నాగేశ్వరరావు, జీవన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్యాంసుందర్, శ్రీకాంత్ రావు, శ్రీనివాస్, మల్లారెడ్డి, సతీష్, సత్యనారాయణ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సోదర సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## BJYM ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



**జయభేరి, సైదాపూర్ :**

భారతీయ జనతా యువమోర్చా సైదాపూర్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం సోమరం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్ స్వామి వివేకానందకు పూల మాల వేసి, వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, రఘు, నీర్ల సతీష్, ప్రవీణ్, ఆనంద్, పవన్, చంటీ, హరి, బాలు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## సందడిగా ముగ్గుల పోటీలు

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగో వార్డు కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కాలనీవాసులు పాల్గొని రంగురంగుల ముగ్గులు తీర్చిదిద్దారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగింది ప్రథమ ద్వితీయ బహుమతులు కూడా అందజేయడం జరిగింది పెద్దవారి నుండి చిన్నపిల్లల వరకు ప్రతి ఒక్కరు ఆనందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, కౌన్సిలర్ హంసరాని ,మహిళా మోర్చా ప్రెసిడెంట్ బట్టి కాడి నవనీత, జనరల్ సెక్రెటరీ పాకనాటి భారతి, మహిళా మోర్చా నాయకురాలు శోభారాణి, మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్, బట్టి కాడి విక్రమ్ ,నాని గౌడ్, భాను, గిరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైసమ్మగూడాలో వివేకానంద జయంతి వేడుకలు




**జయభేరి, మేడ్చల్ :**

యువత స్వామి వివేకా నందను స్ఫూరిగా తీసుకు ని ముందుకు సాగాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 6వ వార్డు మైసమ్మగూడాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింత పెంటయ్య, నాయకులు పద్మారావు, మద్దుల అశోక్ రెడ్డి (లడ్డు), మల్లేష్ ముదిరాజ్, చింత నర్సింగరావు, పిడుగులు నాగరాజు, జంగారెడ్డి, చింత బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎన్ఎంఆర్ యువసేన


- రూ// 50,000 వేల ఆర్థిక సాయం చేసినా నీలం మధు
- ముదిరాజ్ సంఘ నాయకులకు తోడుగా ఉంటా నీలం మధు



**జయభేరి, గజ్వేల్ (ములుగు), జనవరి 12 :**

ములుగు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన మన్నె శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు.విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి కంటిస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ 50,000/రూపాయలు ఆర్థిక సాయంని ఎన్ఎంఆర్ యువసేన నాయకుడు శేఖర్ ముదిరాజ్ ద్వారా పంపించారు. అలాగే వారిని ఫోన్ కాల్ లో పరామర్శిచారు. నాయకుడు అంటే మాటల్లో కాదు చేతల్లో కూడా చేసి చూపినవారే నిజమైన నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



**జయభేరి, కుకునూర్ పల్లి, జనవరి 12 :**

యువసేన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, యువత లో అంతర్గతశక్తిని తన ప్రబోధాల ద్వారా మేల్కొలిపిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ,గోపాల్ రెడ్డి, సంజు గౌడ్, రమేష్, ఆనంద్, వెంకటేష్, నాగరాజు, కర్ణాకర్, రాజు ,యువసేన మరియు శివాజీ మహరాజ్ యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుకునూర్ పల్లి బీజేపీ మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## బిజేపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**జయభేరి, పరకాల, జనవరి 12:**

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అని, దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పినది స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్థానిక పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాచం గురు ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న,బిజెపి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దుబాసి కృష్ణ ప్రసాద్, ఆర్ పి సంగీత, గునిగంటి రఘుపతి, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, బీరం రాజిరెడ్డి, సంఘ నరేష్, చంద్రిక అశోక్, పల్లెబోయిన భద్రయ్య, తాడిశెట్టి రజినీకాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

- కట్కూరి దేవేందర్ రెడ్డి

**జయభేరి, పరకాల, జనవరి 12:**



పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, ఆత్మకూరు గురుకులాల్లో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాల్లో చదువుకునే ఎస్సీ ఎస్టీ బీసీ, జనరల్ కేటగిరికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు అంకితభావంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో ఇదివరకే కాస్మోటిక్ చార్జీలు పెంచడం, వారికి అన్ని రకాలుగా నెలకు నాలుగు సార్లు మటన్, చికెన్ వంటి ఆహారం తెలంగాణ ప్రభుత్వం అందించడం వల్ల విద్యార్థిని విద్యార్థులు మంచి ఆయురారోగ్యాలతో ఉత్సాహంగా ఉండాలని, వాటిని సద్వినియోగం చేసుకోగలరని, అంతేగాక పరకాల నియోజకవర్గంలో మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతూ అలాగే గురుకులాలను కూడా ఒక స్థాయికి చేర్పించే రీతిలో పనులు చేపడుతున్నారని, అంతేకాక పరకాల నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను కూడా త్వరలో ప్రారంభించబోతున్నారని అందువల్ల చదువుకునే అన్ని వర్గాల వారు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి అల్లం శ్రీరామ్, యూత్ కాంగ్రెస్ పరకాల మండల అధ్యక్షులు దొమ్మటి కృష్ణకాంత్ (నాని), పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్, యూత్ కాంగ్రెస్ నాయకులు దుప్పటి రాజేష్, మాచబోయిన అజయ్ పరకాల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, రాజేష్ , చెరుపెల్లి అరుణ్ పరకాల ఆత్మకూర్ గురుకులాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వివేకానంద ఆదర్శం

- దాస్యం వినయ్ భాస్కర్ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

**జయభేరి, హన్మకొండ, జనవరి 12:**



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను మార్చేది యువతే అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని శక్తి భారత దేశానికి ఉందని, అది ఈ దేశ యువతే అని అన్నారు. యువత దేశ భక్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచ దేశాలకు భారతదేశ ఔనత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, హైందవ ధర్మాన్ని విలువలను వ్యాప్తి చేసిన వారు వివేకానంద అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, సౌరం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ కుటుంబ త్యాగాలు వెలకట్టలేనివి

- ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 12 :**



దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధాన మంత్రి పదవి అందివచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శనీయులని కొనియాడారు. ప్రాణప్రదంగా చూసుకున్న ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను పోగొట్టుకున్నప్పటికీ దేశం కోసం ఆమె అందించిన సేవలు ఎప్పుడు గుర్తుండిపోతాయని, యూపీఏ చైర్ పర్సన్ కష్టకాలంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఆమె అందించిన సలహాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో దేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అవసరం ఎంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీని ఇక్కడి ప్రజలు ఎన్నడూ గుర్తుంచుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాజు గౌడ్, నందకిషోర్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




- పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత

**జయభేరి, ఎల్బీనగర్ :**

గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేనేత కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగా అన్న నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న భద్రతా పథకం, మరియు త్రిఫ్ట్ ఫండ్ ప్రకటించి 163 కోట్ల రూపాయలు జిఓ నెంబర్ 3 ద్వార నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన శ్రీరామ కృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ఈ సందర్భంగా పున్న గణేష్ నేత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నం పెట్టే రైతన్న, నేతన్నలకు రుణమాఫీ ప్రకటించిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, చేనేతకు ప్రత్యేక ముద్ర సిల్క్ వస్త్రాలకు సిల్క్ మార్క్, చేనేత వస్త్రాలకు హ్యాండ్లూమ్ మార్పును ప్రత్యేకంగా ముద్రణ రూపొందించిన తొలి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని.. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి చేనేత వర్గాల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసన రవికుమార్, తలాటి రమేష్ నేత, జెల్ల జగన్నాథం, భోగ జగదీష్ సంఘం రమేష్, నర్సింగ్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలు

**జయభేరి, శాయంపేట :**

శాయంపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి అనంతరమైన ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త. 1863 జనవరి 12నాడు కోల్ కత్తాలో జన్మించారు.కేవలం 39 సంవత్సరాల ఆరు నెలలు జీవించారు.అంతతక్కువ వయోపరిమితిలో కూడా అనితర సాధ్యమైన పనులు నిర్వర్తించారు.ముఖ్యంగా ఒక అద్వైత వేదాంతి తొలిసారిగా పాశ్చాత్య దేశాలను పర్యటించడం... ప్రపంచానికి అంతటికీ భారతీయుల ఔన్నత్యాన్ని చాటిచెప్పడం అనేవి స్వామి వివేకానందలోనే చూడగలం.స్వామి శిష్యులలో పాశ్చాత్యులు సైతం భారతదేశానికి ఎంతో సేవచేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాసని విద్యాసాగర్ కానుగల నాగరాజు బాసని నవీన్ కొత్తపల్లి శ్రీకాంత్ కొడపాక స్వరూప ఎర్ర రాకేష్ రెడ్డి గంగుల రమణారెడ్డి కుక్కల మహేష్ బత్తుల రవి కోమటి రాజశేఖర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసు దాడులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో సంక్రాంతి సందర్భంగా దేశపాత్రునిపాలెం, తానం గ్రామాల్లో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరాలపై ఆదివారం పోలీసులు పక్క సమాచారంతో మెరుపు దాడులు చేశారు.ఈ దాడిలో 6 పెందెం కోళ్లు, 5100 రూపాయలు వరకు నగదు మరియు 9 మంది పందెంరాయుల్లను అరెస్ట్ చేసి పరవాడ పోలీస్ స్టేషన్ కి తరలించారు.వీరిపై కేసు నోమోదు చేసి విచారణ చెప్పేడదాం అని పరవాడ పోలీస్ శాఖ వారు తెలిపారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

■ విద్యుత్ బిల్లులు దగ్ధం చేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి




**జయభేరి, పరవాడ:**

తెలుగుదేశం ప్రతిపక్షంగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టి ఆ పోరాటంలో తెలుగు దేశం అధికారంలోకొస్తే భవిష్యత్తులో పెంచబోము అని వాగ్దానం చేశారు. కానీ ఆ వాగ్దానాన్ని తుంగలోకి తొక్కి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎప్పుడో వాడిన కరెంటుకు ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలు అని పేరు చెప్పి ఇప్పుడు ప్రజల మీద 18000 కోట్ల రూపాయలు విద్యుత్ భారం వేయటం చాలా దుర్మార్గమైన చర్యని గని శెట్టి అన్నారు.

ప్రజల మీద వేసిన విద్యుత్ బారాలను వెంటనే తగ్గించాలని ప్రజలు అందరూ విద్యుత్ బిల్లులను భోగిమంటలలో వేసి తగలబెట్టి పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నినాదం ఇస్తూ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతను తెలియజేయాలని ప్రజలకి గనిశెట్టి పిలుపునిచ్చారు. 15 వేల కోట్ల రూపాయలు 2022 సంవత్సరానికి సర్దుబాటు చార్జీలు ప్రజలపై భారమా పడం మరోవైపు అదానికి లొంగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతిమీటర్ కి 15 వేల రూపాయలు చార్జీల్లో వసూలు చేయడం రాత్రి ఒక రేటు పగల ఒక రేటు ప్రజలపై విద్యుత్ చార్జీలు జనవరి ఒకటి నుండి 15 వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచడానికి ప్రభుత్వం బరితెగించిందని మండిపడ్డారు.

ఈ విద్యుత్ బిల్లులు దగ్ధం కార్యక్రమంలో సిఐటియు నాయకులు గేదెల అప్పారావు, నలమారి గురునాధ రావు, పి అప్పారావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

**జయభేరి, గజ్వేల్, జనవరి 12 :**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామం లో గజ్వేల్ ఏబిసి చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను డాక్టర్ సురేష్ రెడ్డి ప్రారంభించరు., అనంతరం త్రాసు వేసి ప్రారంభించిరు. అలాగే నాగరాజు, రవి, ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మొదటి రోజున మ్యాచ్లో పోటీలో వున్న చిన్నాకిష్టపూర్ తో అహ్మదిపుర్ పొటిపడగా, అహ్మదిపుర్, బి టీం గెలుపొందారు. రేండవా మ్యాచ్ లో అహ్మదిపుర్, సి తో దిలాల్పుర్ పోటీ చెయ్యగా దిలాల్పుర్ టీం గెలుపొందారు. ఈ సందర్భంగా నాగరాజు. మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల నుంచి చుట్టుపక్కల కొల్గూర్, పిడిచేట్, చిన్నకిష్టాపూర్, తోగుట, వెంకటరావుపేట్, సింగాటం, దిలాల్పూర్, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి టోర్నమెంట్ ఆడుతున్నారని గెలుపొందిన వారికి 16, తారీకు నాడు మనీ ప్రైస్, ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి ఇస్తూ, మ్యనద్ సిరిస్ మ్యనద్ మ్యాచ్ టోర్నమెంట్ బెస్ట్ అవార్డ్స్ అందజేస్తారని చెప్పారు.

## వజ్రెష్ యాదవ్ ను సన్మానించిన అద్రాస్ పల్లి గ్రామస్తులు

■ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు హర్షం



**జయభేరి, జనవరి 12:**

మూడు చింతలపల్లి మండలం అద్రాస్ పల్లి నుంచి ఎల్లగూడెం వరకు రహదారి నిర్మాణానికి గాను కోటి ఆరు లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. కాగా ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన టీ పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ను గ్రామస్తులు సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న వజ్రెష్ యాదవ్ కు మాజీ ఎంపీటీసీ గోనె హన్మంత్ రెడ్డి, మాజి సర్పంచ్ పత్తి యాదగిరి, నాయకులు నర్సింహా ముదిరాజ్ లు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మరింత అభివృద్ధికి గాను ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద

■ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాయంపేట

**జయభేరి, శాయంపేట :**

స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద స్వాబలంబన ప్రగతిశీల దేశం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి యువత సమాజాభివృద్ధి కోసం పట్టుదల మతసామరస్యం సేవాగుణంతో పనిచేయాలని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి శానం కుమారస్వామి మార్కండేయ రఘు సింగ్ రవిపాల్ రాజు మారపల్లి కట్టయ్య కొమ్ముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**జయభేరి, పరవాడ :**



సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక దేవాలయం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ శ్రీ కూండ్రపు అప్పలనాయుడు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ప్రతి యువత ధర్మం కోసం దేశ రక్షణ కోసం పనిచేయాలని, దేశం కోసం ధర్మం కోసం ఎంతో కొంత సమయాన్ని ధనాన్ని తన తోచిన విధంగా ధర్మ రక్షణ కోసం దేశ రక్షణ కోసం ఉపయోగించాలి అలాగే ప్రతి గ్రామంలో ఏ వ్యక్తి మతం మారకుండా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు, పెద్దలు, గురుస్వామి రాజు, కడిమిశెట్టి శ్రీనివాసులు, కూండ్రపు నర్సింహమూర్తి, కూండ్రపు మధు, కె సన్నిబాబు, కూండ్రపు శ్రీరామమూర్తి, యువకులు భక్తులు పరవాడ సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

■ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయభేరి, శాయంపేట :**



శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని మంచి నీటి బావి వద్ద రూ.2.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నీటి మోటార్ల ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొబ్బరికాయ కొట్టి, స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తారు. అనంతరం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 24 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.7,03,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర వేజ్ బోర్డ్ మెంబర్ బాసని చంద్రప్రకాష్, ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, అధికార ప్రతినిధి చిందం రవి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, జనవరి 12:**

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి, మొండ్రాయి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బానోతు స్వామి, కడ్డూరి భద్రయ్య, చాతాళ్ళ జనార్ధన్, పరికి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులు పర్యవేక్షించిన కౌన్సిలర్



**జయభేరి, పరకాల, జనవరి 12:**

పరకాల మున్సిపల్ పరిధిలోని 13వ డివిజన్ లో ఆదివారం ఉదయం మున్సిపల్ సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులని పర్యవేక్షిస్తూ తగు సూచనలు ఇస్తున్న స్థానిక 13వ డివిజన్ కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్. ఈ సందర్భంగా రజనీ వార్డు ప్రజలను శానిటేషన్ సిబ్బంది రోజు ఎలా చేస్తున్నారని, అలాగే సిబ్బంది వచ్చినప్పుడు తమ తమ ఇంటి ముందరలో చెత్త చెదారం లేకుండా చేయించుకోవాల్సిన బాధ్యత మీదే అని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ జావన్, సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

■ గుండ్లపోచంపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**



దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను పురస్కరించుకుని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో గల మినీట్యాంక్ బండ్ దగ్గర ఉన్న విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్విహించిన కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు అని అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అని ఆయన తెలిపారు. యవత్ దేశ యువత అయన మార్గదర్శంలో నడవాలని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణగౌడ్, కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్ నాయకులు కిషన్, మహేష్ సురేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నవనీత, యువమోర్చ అధ్యక్షులు బట్టికాడి విక్రమ్, నాయకులు శ్రీకాంత్ అభిలాష్, అరుణ్, భానుప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రులుపై తమ అభిమానాన్ని చాటుకొన్న తోటి స్నేహితులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ బాలుర పాఠశాలలో 20012002 ఏడాదిలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులలో ముగ్గురు స్నేహితులు మరణించడంతో వారి కుటుంబాలకి ఎంతో కొంత సహాయం అందిచాలని తలచి తన తోటి స్నేహితుల కుటుంబాలకి అండగా నిలవాలని ఉద్దేశ్యంతో సుమారు వంద మంది కలిసి తోటి స్నేహితుడు అయిన పరవాడ గ్రామానికి చెందిన బండారు నీలబాబు ఇటీవల తాను చేస్తున్న కంపెనీలో విద్యుత్ షాక్తో ప్రమాదవసత్తు మరణించడంతో వారి కుటుంబానికి 50000/రూపాయలు అందజేశారు. అదేవిధంగా ఇటీవల మరణించిన ఫార్మాసిటీ కాలనీ కి చెందిన గొల్లవిల్లి సింహాద్రి కుటుంబానికి 25000/రూపాయలు మరియు మునగపాక మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రీ శ్రీనువాసరావు కుటుంబానికి 25000/ రూపాయలు అందజేశారు. వారి యొక్క కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని వారి యొక్క కుటుంబాలకి భరోసా నిచ్చి ధైర్యం చెప్పారు.

## వివేకానంద స్వామి జయంతి వేడుకలు

■ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మొబైల్స్ అసోసియేషన్ సభ్యులు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ పట్టణంలోని వివేకానంద మొబైల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు ముసిని సత్యం, అధ్యక్షులు నీలా సుమన్ మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు, కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి, దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి, వివేకానంద జయంతి సందర్భంగా ఆమహనీయుడికి నమస్సుమాంజలులు అని అన్నారు. ఈ సందర్భంగా యువతకి యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గోసుల వెంకట్, ప్రధాన కార్యదర్శి గుర్రం రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు విడియాల రవి కుమార్, సముద్రాల శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జల్ల భాస్కర్, మిసిని అంజిబాబు, ఉపాధ్యక్షులు వినోద్, నేనావత్ కిషన్, నోముల మహేష్, ప్రవీణ్ సురేష్, ప్రశాంత్, గోపి, శ్రీధర్, రవి, గణేష్, నవీన్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు



**జయభేరి, పరకాల, జనవరి 12:**

ఆదివారం పరకాల ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన క్రాంతి జ్యోతి ఫౌండేషన్ చైర్మన్ రజిని రుద్రమ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరగగా ఈ పోటీలను పర్యవేక్షించి విజేతలకు బహుమతులు అందజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్ లు పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పరకాల మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మాజీ సర్పంచి రఘు నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బధిర పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ అధ్వర్యంలో బధిర పాఠశాల విద్యార్థులకు దేవరకొండ ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ప్రసన్న స్వామివివేకానంద జయంతిని పురస్కారించుకొని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ మిత్ర అధ్యక్షులు కూరెల్ల క్రిష్ణ చారి, కార్యదర్శి మాకం మహేష్ అంకం చంద్రమౌళి, జెల్లా అంజన్ గౌడ్ ,వాంకునావత్ రమేష్, ఉపాధ్యాయుడు సురేష్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ అందరికీ స్వామి వివేకానంద 162వ జన్మదిన, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 1000 సంవత్సరాల బానిస పాలనలో భారతీయులకు ఏమీ రాదు, ఏమీ తెలియదు అనుకునే ప్రపంచానికి భారతదేశ సంస్కృతి, ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన భరతమాత ముద్దుబిడ్డ...యువత లక్ష్యాలు ఎలా ఉండాలి అని తెలియజేసిన ధీరుడు..."మానవసేవే మాధవసేవ" అని ఆచరించి, ఈ దేశంలో ఒక ప్రాణి కూడా పస్తుతో ఉన్నంతవరకు మరలా,మరలా జన్మిస్తూనే ఉంటానని తెలిపిన త్యాగి స్వామి వివేకానంద అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, నేతల వెంకటేష్, ఉప్పల వెంకటేష్, సోనగంటి రవి ప్రసాద్, జల్దా భాస్కర్,(వాసవి క్లబ్ అధ్యక్షులు) సముద్రాల సహదేవ్, అప్పం అజయ్, ఈడం రవికుమార్, గంజి హరి, పబ్బు సైదులు, చండీశ్వర్,రెడ్డి శంకర్ (ఫోటోస్టూడియో) చిత్రియాల నాగేంద్ర, ,అర్థం రమేష్, బెలిదేమాధవి, కాసుల శంకరయ్య, కాసుల శారద,ఎర్ర బిక్షపతి, అవ్వారి శేఖర్, ఇరుగదిండ్ల శ్రీను, మునిని వెంకటేశ్వర్లు,గుర్రం మహేష్, బిక్షపతి జాదవ్, పోలగొని హరి, ఆంజనేయులు, సంపంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్వామి జయంతి వేడుకలు





**జయభేరి, దేవరకొండ :**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ 104 A శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వివేకానందుని జయంతి సందర్భంగా వివేకానందుని ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో IPC లు బెల్లిదే మాధవి రవీందర్ గోవిందు కొండయ్య REC ఆలంపల్లి పద్మ ZC నీలా బిక్షమయ్య వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఇడుకుల పుల్లయ్య వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమడవెల్లి మహాలక్ష్మి కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శీల చంద్రకళ పటణ ఆర్య ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెదేళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి పలు విధాలు..

### స్లిమ్‌గా ఉండాలని 14 లక్షల ఖర్చు చేసి మరీ ఎముకలను తొలగించుకున్న యువతి..




లోకో భిన్న రుచిః అన్నారు పెద్దలు. కొంత మంది అభిరుచి గురించి తెలుసుకున్నప్పుడు ఆశ్చర్యపోతారు. అలాంటి కథ ఒకటి ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఓ యువతి స్లిమ్ గా కనిపించేందుకు తన నడుము నుంచి నాలుగు పక్కటెముకలను తొలగించుకుంది. తద్వారా ఆమె మరింత అందంగా.. స్లిమ్‌గా కనిపిస్తుంది. అయితే ఆమె అభిరుచి ఇక్కడితో ముగియలేదు. ఆమె ఇప్పుడు ఆ పక్కటెముకల నుంచి తన కోసం ఒక కిరీటం తయారు చేయించుకోనుంది.
అమెరికాలోని కాన్సాస్ సిటీలో నివసిస్తున్న 27 ఏళ్ల ఎమిలీ జేమ్స్ అనే ట్రాన్స్ గర్ల్ తన భిన్నమైన కోరిక, హాబీతో వార్తల్లో నిలుస్తోంది. గతంలో కంటే సన్నగా కనిపించాలని తన కోరికను తెలియజేస్తూ ఒక పోస్ట్ ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీని కారణంగా తాను తన పక్కటెముకలను తొలగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పింది. దీని కోసం తాను లక్షల రూపాయలు ఖర్చు చేశానని చెప్పింది. అంతేకాదు తొలగించిన పక్కటెముకలతో ఇప్పుడు తన కోసం ఒక కిరీటాన్ని తయారు చేయించుకోవాలనుకుంటున్నట్లు పేర్కొంది. మీడియా కథనాల ప్రకారం ఆమె 17,000 డాలర్లు (రూ. 14 లక్షల కంటే ఎక్కువ) ఖర్చు చేసి మరీ ఆపరేషన్ చేయించుకుని నాలుగు పక్కటెముకలను తొలగించుకుంది. ఆ తర్వాత తన పక్కటెముకను ఇవ్వమని డాక్టర్‌ని అభ్యర్థించింది. వాటిని తీసుకున్న ఆమె కిరీటం చేయించాలని భావిస్తోంది. ఆ కిరీటాన్ని తన బెస్ట్ ఫ్రెండ్‌కి బహుమతిగా ఇవ్వాలని కోరుకుంటుంది. ఎమిలీ తన ప్రక్రియ గురించి పూర్తి సమాచారాన్ని సోషల్ మీడియాలో ఇచ్చింది. ఈ కథ వెలుగులోకి వచ్చిన తర్వాత నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. చాలా మంది నెటిజన్లు ఈ వీడియోపై వ్యాఖ్యానిస్తూ.. ఆ పక్కటెముకలను ఉడికించి తినమంటూ కామెంట్ చేశారు. అయితే ఆమె తన డబ్బు, తన శరీరం.. తనకు ఇష్టమైనట్లు చేసుకుంటా అని సమాధానమిచ్చింది. తన గురించి ఇతరులకు మాట్లాడే హక్కు లేదని చెబుతోంది.

# స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళు

■ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని స్వామి వివేకానంద యువకు సంఘ అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి మరియు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 162 వ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వివేకానంద విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద గారు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితు దేశ అభివృద్ధిలో యువత ఒక గొప్ప పాత్ర పోషించాలి అని అన్నారు. ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే మనము స్వామి వివేకానంద గారికి నిజమైన నివాళులు అర్పించినట్టు అని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు వివేకానంద యువక్ సంఘం సభ్యులు వ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్ ఠాకూర్, ఉమేష్ సింగ్, కటకం సంజయ్, సలహాదారులు ముక్కల రామకృష్ణ, ముక్కాలా హరికృష్ణ, చిలువేరు సత్యనారాయణ, ముష్యం జయచందర్, గనోరే నర్సింగ్ రావు, సకినాల ప్రసాద్, దండుగుల స్వామి, జంగా వెంకటేష్, జంజీరాల శరత్ కుమార్, ఆలే నరేందర్, అఖిలేష్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.








# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

■ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అందరికి అడ్వాన్స్ గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండుగ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులందరికీ పిల్లాపాపలతో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు.
కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. అడ్వాన్స్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలు ఎవ్వరు కూడా చైనా ప్లాస్టిక్ మాంజా వాడకూడదని వాటితో ప్రజల ప్రాణాలకు హాని జరుగుతుందని అదేవిధంగా పక్షులు వాటి వల్ల ఎంతో ఇబ్బందులకు గురవుతున్నాయని చైనా ప్లాస్టిక్ మాంజాని వాడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముష్యం శ్రీనివాస్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి,నిరంజన్ చారి, అన్య బాలకృష్ణ, సుక్క కిరణ్, సాయిరాజ్, అల్లిబిల్లి మహేందర్, పంగ మహేందర్ రెడ్డి, కడిగే శేఖర్, ప్రభాకర్, ఓంకార్ సింగ్, నవీన్ చారి,చందు, మొదలగు వారు పాల్గొన్నారు.

# కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్ ప్రక్రియతో రోగికి పునర్జన్మ




■ 29 ఏండ్ల రోగికి కేర్ ఆసుపత్రి హైటెక్ సిటీలో విజయవంతంగా కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్ ప్రక్రియ ద్వారా రోగికి పునర్జన్మ

■ కేర్ ఆస్పత్రి హైటెక్ సిటీ వైద్యుల ఘనత

**జయభేరి, హైదరాబాద్, జనవరి 12:**

ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న 29 ఏళ్ల యువకుడికి కేవలం 20 నిమిషాల్లోనే విజయవంతంగా కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్ ప్రక్రియ ద్వారా నిర్వహించడం ద్వారా అతడిని ప్రాణాపాయ స్థితి నుంచి హైటెక్ సిటీ లోని కేర్ ఆస్పత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. అతి క్లిష్టమైన వాస్కులర్ ఇబ్బందులను తొలగించడం ద్వారా రోగికి స్వాంతన చేకూర్చారు. నగరానికి చెందిన యువకుడు రాకేష్ గుప్తా (పేరు మార్చబడింది) వ్యాయామ కార్యకలాపాల వల్ల అతి తీవ్రమైన మెడ నొప్పి, గర్భాశయంలో నొప్పి, వాంతులతో బాధపడటంతో పాటు ఎడమవైపు హెమిపరేసిస్ ను ఎదుర్కొన్నాడు. అంతేగాక తీవ్రమైన గుండె నొప్పితో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో హైటెక్ సిటీ లోని కేర్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ వైద్యుడు డా. కైలాష్ మిర్చే నేతృత్వంలోని వైద్య బృందం.. రోగి ఆరోగ్య స్థితిని అంచనా వేశారు. రోగికి సిటీ స్కాన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి రోగి కరోటిడ్ అర్టరీ డిసెక్షన్ ను అనుభవిస్తున్నట్లు గుర్తించారు. దీంతో రోగికి త్వరితగతిన వైద్య సాయం అందాలని నిర్ధారించిన వైద్యులు, అతడికి థ్రోంబోలిసిస్ వైద్య ప్రక్రియను ప్రారంభించారు. కేవలం 20 నిమిషాల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేశారు. రోగి గుండెకి సరైన రక్త సరఫరాను పునరుద్ధరించడానికి థ్రోంబోలిసిస్ (క్లాట్ లైజింగ్ ఏజెంట్ ప్రక్రియ) చేశారు. దీంతో తదుపరి 2 3 గంటల్లోనే రోగి ఆరోగ్య స్థితిలో మెరుగుదల కనిపించింది. థ్రోంబోలిటిక్ థెరపీ విధానంలో త్వరితగతిన వైద్య సాయం అందించడం ద్వారా కేవలం ఒకరోజు వ్యవధిలోని రోగి ఆరోగ్య స్థితి నిలకడగా మారింది. డా. కైలాష్ మిర్చే మాట్లాడుతూ.. ఈ వైద్య విధానం ప్రత్యేకతను వివరించారు. కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్.. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే కరోటిడ్ ధమనులలో చీలిక ఏ వయసులోనైనా సంభవించవచ్చని తెలిపారు. యువకులు, మధ్య వయస్కుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుందని, ముఖ్యంగా 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారిలో గుండెపోటుకు ఇదొక ముఖ్య కారణం అన్నారు. కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్ అనేది అరుదైన, తీవ్రమైన పరిస్థితి అయినప్పటికీ, అధునాతన సాంకేతికత, ఆస్పత్రి వైద్య నిపుణుల ప్రతిభ వల్ల అద్భుతమైన ఫలితాన్ని సాధించగలిగినట్లు వెల్లడించారు. ఈ విజయవంతమైన ఫలితం అత్యాధునిక ఆరోగ్య సంరక్షణను అందించడంలో, ప్రాణాలను కాపాడటంలో కేర్ నిబద్ధతను కనపరుస్తుందన్నారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో రోగిని డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. హైటెక్ సిటీ కేర్ ఆస్పత్రి సిఓఓ నీలేష్ గుప్తా మాట్లాడుతూ.. కరోటిడ్ ఆర్టరీ డిసెక్షన్ అనేది అన్ని ఇస్కీమిక్ స్ట్రోక్ లలో 2 శాతం ఉంటుందన్నారు. అత్యవసర వాస్కులర్ సమస్యలకు నాణ్యమైన వైద్య చికిత్స అందించడంలో కేర్ గ్రూప్ ఆసుపత్రులు ముందంజలో ఉన్నాయన్నారు. రోగి మాట్లాడుతూ.. కేర్ ఆస్పత్రి వైద్యుల అసాధారణ ఆరోగ్య సంరక్షణ నైపుణ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి వైద్యుల అంకితభావం చూశాక తప్పకుండా ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడతాననే నమ్మకం తనకు కలిగిందన్నారు.




## బరువు తగ్గాలనుకుంటున్నారా..

బరువు తగ్గాలనుకుంటున్నారా.. కడుపును ఆకలితో బాధపెట్టకుండా బరువు తగ్గాలనుకుంటున్నారా.. కడుపును ఆకలితో బాధపెట్టకుండా ఆయుర్వేదం చెప్పిన దాని ప్రకారం, మనం తీసుకున్న ఆహారంలో జీర్ణమైనంత వరకూ పోషణ కోసం ఉపయోగపడుతుంది. శరీరం జీర్ణించుకోలేనిది విషంగా మారుతుంది. అటువంటి వ్యర్థాల రూపంలో మారిపోవడం వల్ల విషంగా మారిన ఆహారం శరీరంలో పేరుకుపోతుంది. ఇవి క్రమంగా శరీరానికి వ్యాధులను కలిగిస్తుంటాయి. ఫలితంగా సుదీర్ఘ కాలంలో కాలేయం, కిడ్నీల మీద ఒత్తిడి పెరుగుతుంది. చివరికి వాటిని తొలగించాల్సిన అవసరం రావొచ్చు.
ఈ ప్రమాదం నుంచి బయటపడాలంటే, మనం తినే ఆహారం విషయంలో జాగ్రత్తవహించాలి. ముఖ్యంగా రోగాల బారినపడకుండా ఉండేందుకు ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినకూడదు. మన శరీరానికి సరిపడ లేదా ఉత్తమమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మరి ఉత్తమమైన ఆహారమేంటి. వారం రోజుల పాటు ఇలా తినడం వల్ల ఎనర్జిటిక్‌గా ఫీల్ అయ్యి కడుపును డిటాక్సిఫై చేసుకోవడమెలాగో తెలుసుకుందాం. దీర్ఘాయుష్షుతో జీవించాలంటే ప్రతిఒక్కరూ ఏడాదికి ఒక్కసారైనా ఆయుర్వేదంలో ప్రముఖ చికిత్సా విధానమైన పంచకర్మ చేయించుకోవాలట. ఇలా పంచకర్మ చేయించుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని అంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కేవలం ఒక నిపుణుడి సహాయంతో మాత్రమే చేయాలి. పంచకర్మలో శరీరాన్ని నిర్విషీకరణ చేసి, శరీరాన్ని ఉత్తేజితం చేస్తారు. అలా కాకుండా మీరు ఇంట్లోనే ఉండి మీ జీర్ణవ్యవస్థకు విరామం ఇవ్వాలనుకుంటే వారం రోజుల పాటు కిచిడీ మాత్రమే తినాలని వైద్యులు చెప్తున్నారు.
కిచిడీలో పప్పు ద్వారా ప్రోటీన్, బియ్యం నుంచి కార్బోహైడ్రేట్, నెయ్యి నుంచి ఆరోగ్యకరమైన కొవ్వు లభిస్తాయని ఆయన చెప్పారు. నెయ్యి శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కిచిడీ సులభంగా జీర్ణం అవుతుంది. పప్పు తినడం వల్ల శరీరానికి మిగిలిన పోషకాలు అందుతాయి. కిచిడీ తింటే ఆహారం జీర్ణం కావడానికి శరీర శక్తి తక్కువగా ఖర్చవుతుందని, శరీరాన్ని రిపేర్ చేయడానికి శక్తి మిగులుతుందన్ని నిపుణుల అభిప్రాయం. ఇదే పద్ధతిలో వారం రోజుల పాటు కేవలం కిచిడీ మాత్రమే తినడం వల్ల శరీరం చాలా తేలికగా అనిపించి ఎనర్జిటిక్‌గా అనిపిస్తుంది.
అంతేకాకుండా ఉపవాసం పాటించినా కూడా శరీరాన్ని డిటాక్స్ చేయడానికి ఒక మార్గంగా అభివర్ణిస్తున్నారు. కేవలం నీళ్లు తాగి మాత్రమే ఉపవాసం ఆచరించలేని వారు కిచిడీ తినవచ్చు. ఇలా కిచిడీ తినడంతో పాటు కొన్ని పండ్లు లేదా సూప్ వంటివి కూడా తీసుకోండి. కానీ పచ్చి ఆహారం, వండిన ఆహారాన్ని కలిపి తినకూడదు. కానీ, ఒక వారం పాటు కిచిడీ మాత్రమే తినడం వల్ల మీ ఆరోగ్య వ్యవస్థ అనేది పునరుత్తేజం అవుతుంది. ఇలా వారం రోజుల పాటు చేసిన తర్వాత తిరిగి మీరు తీసుకునే రోజువారీ ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.




# అందాలతో కుర్రాళ్ల కొంపముంచుతోన్న బ్యూటీ..

ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. కట్ చేస్తే ఇప్పుడు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో వెర్రెక్కిస్తోన్న వయ్యారి. తాజాగా ఈ అమ్మడు లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అప్పట్లో నాని నటించిన గ్యాంగ్ లీడర్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు ఎలా ఉందో చూశారా.. ? ఇంతకీ ఆ అమ్మాయిని గుర్తుపట్టారా? న్యాచురల్ స్టార్ నాని సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన నాని.. ప్రస్తుతం చేతిలో మరిన్ని సినిమాలతో బిజీగా ఉన్నాడు. నాని నటించిన చిత్రాల్లో గ్యాంగ్ లీడర్ ఒకటి. ఈ సినిమా కమర్షియల్ హిట్ కాకపోయినా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇందులో నాని యాక్టింగ్, హీరోయిన్ క్యూట్ నెస్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. డైరెక్టర్ విక్రమ్ కుమార్ కె దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాని రైటర్ గా కనిపించగా.. అతడి జోడిగా ప్రియాంక మోహనన్ కనిపించింది. ఇక ఇందులో యంగ్ హీరో కార్తికేయ విలన్ పాత్రలో నటించాడు. ఇందులో ఓ చిన్నారి నుంచి మరో బామ్మ వరుక అన్ని ఏజ్ గ్రూప్ ఆడ వాళ్లను చూపించారు. వారి జీవితాలకు నాని అండగా ఉండడం ఈ సినిమాలో చూడొచ్చు. ఈ సినిమాలో లేడీస్ గ్రూప్ లో కనిపించిన ఓ టీనేజ్ అమ్మాయి ఇప్పుడు హీరోయిన్ కటౌట్ తో కనిపిస్తుంది. ఆ అమ్మాయి పేరు శ్రియా కొంతం. గ్యాంగ్ లీడర్ సినిమాలో అన్నయ్యను కోల్పోయిన అమ్మాయిగా నటించింది. ఇందులో చాలా పద్ధతిగా, అమాయకంగా స్వాతి అనే పాత్రలో కనిపించి మెప్పించింది. అన్నయ్యకు మెసేజ్ లు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత మరో ప్రాజెక్ట్ చేయలేదు. నటనకు గుడ్ బై చెప్పి చదువు పై దృష్టి పెట్టింది శ్రియ. కానీ అటు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం లేటేస్ట్ క్రేజీ ఫోటోలతో మతిపోగొట్టేస్తుంది.





## గ్లామర్ వయ్యారి ఎవరంటే..

సూపర్ స్టార్ రజినీకాంత్, సోనాక్షి సిన్హా జంటగా నటించిన లింగ సినిమాలో చిన్న పాత్రలో నటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. ఇందులో అనుష్క శెట్టి సైతం నటించిన సంగతి తెలిసిందే. లింగ సినిమాలో సైడ్ ఆర్టిస్టుగా కనిపించిన అమ్మాయి ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె మరెవరో కాదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో మూడు వందల కోట్లు కొల్లగొట్టిన మూవీ హీరోయిన్. ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు.. హీరోయిన్ అమృత అయ్యర్. కెరీర్ తొలినాళ్లలో సినిమాల్లో చిన్న చిన్న పాత్రలో పోషించింది. ఆ తర్వాత దళపతి విజయ్ హీరోగా నటించిన బిగిల్ సినిమాలో కీలక పాత్రలో నటించింది. అమృత అయ్యార్ పదైవీరన్ సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. అలాగే రామ్ పోతినేని జోడిగా రెడ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. అలాగే యాంకర్ ప్రదీప్ మాచిరాజు హీరోగా నటించిన 30 రోజుల్లో ప్రేమించటం ఎలా.? అనే సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో అర్జున ఫల్గుణ సినిమాలో కనిపించిన ఈ బ్యూటీకి హనుమాన్ సినిమాలో ఛాన్స్ వచ్చింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన హనుమాన్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా మొత్తంగా 300కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో అమృతకు సైతం గుర్తింపు వచ్చింది.

## సినిమా అంతా నవ్వులే..

'ఇది నా 76వ సినిమా. అనిల్ రావిపూడి వండర్‌ఫుల్ స్క్రిప్ట్ ఇచ్చారు. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. నా అభిమానులు నన్నెలా చూడాలని కోరుకుంటారో.. ఇందులో అలా కనిపిస్తా. అనిల్ ప్రతిసీన్ అద్భుతంగా తీశాడు. సినిమా అంతా నవ్వులే ఉంటాయి. నిర్మాతలు చాలా హ్యాపీగా ఉన్నారు. పనిచేసిన వారంతా ప్రాణం పెట్టి పనిచేశారు. సంక్రాంతికి వస్తున్నాం.. మీరంతా ఫ్యామిలీలతో రావాలి. మామూలుగా ఉండదు ఎంజాయిమెంట్.' అని అగ్ర హీరో వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్'ని మేకర్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడారు. 'సంక్రాంతికి వస్తున్నాం' మీరంతా కొత్తగా ఫీలయ్యే కామెడీ ఫిల్మ్. చాలా డిఫరెంట్‌గా ట్రైచేశాను. నా ఏడు సినిమాలు హిట్స్ చేశారు. ఇప్పుడు ఎనిమిదో సినిమాతో వస్తున్నా. ఇది నా కెరీర్‌లో బెస్ట్ ఎంటైర్టైనర్. మరో బ్లాక్‌బస్టర్ పక్కా. వెంకటేశ్ ఒక టీచర్‌లా, ఒక ఫ్రెండ్‌లా, సడన్‌గా స్టూడెంట్‌లా, మరోవైపు పెద్దమనిషిలా అనిపిస్తారు. ఒక వ్యక్తిలో ఇన్ని క్వాలిటీస్ వుండటం నాట్ ఏ జోక్. వెంకటేష్‌గారితోపాటు పనిచేసిన అందరూ నాకు ఎనర్జీనిచ్చి ముందుకు నడిపించారు. జనవరి 14న మిస్ అవ్వద్దు. హిస్టరీలో వెంకీసార్ ఫ్యామిలీ నేపథ్యంలో వచ్చిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టరే. ఇదీ అంతే..' అని అనిల్ రావిపూడి నమ్మకం వెలిబుచ్చారు. బ్లాక్‌బస్టర్ ఆన్‌ది వే.. అంటూ దిల్‌రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com